20 నుంచి కేయూ పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మే 7 : విద్యార్థుల కోరిక మేరకు వేసవి సెలవుల్లో వసతి గృహాలు తెరిచిన నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ (నాన్ ప్రొఫెషనల్) నాలుగో సెమిస్టర్ పరీక్షలు 20వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి బీఎస్ఎల్ సౌజన్య తెలిపారు. మొదటి పేపర్ 20న, రెండో పేపర్ 22న, మూడో పేపర్ 24న, నాలుగో పేపర్ 27న, ఐదో పేపర్ 29న, ఆరో పేపర్ 31న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు.

21 నుంచి ఎంసీఏ నాలుగో సెమిస్టర్..

ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు 21వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి అసిం ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి పేపర్ 21న, రెండో పేపర్ 23న, మూడో పేపర్ 26న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య జరుగుతాయన్నారు.

17 నుంచి ఎంబీఏ నాలుగో సెమిస్టర్..

ఎంబీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు 17వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి అసిం ఇక్బాల్ తెలిపారు. మొదటి పేపర్ 17న, రెండో పేపర్ 19న, మూడో పేపర్ 21న, నాలుగో పేపర్ 23న, ఐదో పేపర్ 26న, ఆరో పేపర్ 28న, ఏడో పేపర్ 30న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.kakatiya.ac.inలో చూడాలని కోరారు.

12న హనుమకొండ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

హనుమకొండ చౌరస్తా, మే 7 : హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో ఈ నెల 12న ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సక్రు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు apprenticeshipindia.gov.in/mela-registrationలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మేళాకు రెజ్యూమ్, బయోడేటా ఫారం, ఎస్ఎస్సీ, ఐటీఐ మెమో, కుల ధ్రువీకరణ పత్రాలు, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకు రావాలన్నారు. ఐటీఐ పాసై 28 సంవత్సరాల్లోపు అర్హులైన అభ్యర్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని, వివరాలకు 94908 55355లో సంప్రదించాలని కోరారు.

మహిళలు ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలి

నయీంనగర్, మే 7 : మహిళలు ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని హనుమకొండ వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యురాలు అని తారెడ్డి సూచించారు. హనుమకొండలోని సమ్మయ్యనగర్‌లో బుధవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు దామెర నర్సయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. టెక్స్‌టైల్, టైలరింగ్ రంగాల్లో మహిళలకు చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. మగ్గం శిక్షణ మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆర్థిక స్వాలంబనకు ఉపాధి మార్గంగా ఉంటుందని చెప్పారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు కరుణ, శ్రీకాంత్, అసోసియేషన్ సభ్యుడు తీరాల యుగంధర్, ఇన్‌స్ట్రక్టర్ లత, కమ్యూనిటీ మొబిలైజర్ రజినీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-337056

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మే 7 : ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలు, డీఆర్డీఏ, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, టార్పాలిన్లు సరిపడా ఉన్నాయా? ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందులున్నాయా? ఎక్కడైనా ధాన్యం తడిసిందా? రైతులకు సకాలంలో పేమెంట్ జరుగుతుందా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న రోజుల్లో ఎంత ధాన్యం వస్తుందో అధికారులు అంచనా వేయాలన్నారు. కొనుగోలు పూర్తయిన వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. తరలింపులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, డీపీఎం ప్రకాశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు..

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అమ్మకాల్లో వరంగల్‌కు మంచి పేరు ఉందని, ఇదే విధానంలో విత్తన, ఎరువులు, పెస్టిసైడ్స్ డీలర్లు ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్ డీలర్లు, వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి నకిలీవి విక్రయిస్తే డీలర్లపై తీసుకునే కఠిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డీలర్లపై నమ్మకంతోనే చుట్టుపక్కల జిల్లాల నుంచి రైతులు ఇక్కడికి వచ్చి తీసుకెళ్తుంటారన్నారు. రైతులు కొనుగోలు చేసిన దానికి బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. డీలర్లు క్రయ విక్రయాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. నకిలీ విత్తన, ఎరువులు, పురుగు మందులపై సమాచారం వస్తే వెంటనే టాస్క్‌ఫోర్స్ కమిటీ అధికారులకు అందించాలన్నారు. ఒక్క రైతుకు నష్టం రావొద్దన్నారు. సీజన్‌లో ఎక్కడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత, ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. పలువురు డీలర్లకు ఈ-పాస్ మిషన్లను కలెక్టర్ అందజేశారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, సతీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి స్తంభాల ఆలయం సందర్శన

హనుమకొండ చౌరస్తా, మే 7 : చారిత్రాత్మక రుద్రేశ్వరస్వామి వెయ్యి స్తంభాల ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా నూతన సూపరింటెండెంట్ నిఖిల్‌దాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ హెచ్ఆర్ దేశాయ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రోహిణి, అసిస్టెంట్ ఇంజినీర్స్ కృష్ణచైతన్య, కిశోర్‌రెడ్డి, వెయ్యి స్తంభాల ఆలయం కన్జర్వేషన్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, గోల్కొండ కన్జర్వేషన్ అసిస్టెంట్ మల్లేశం సందర్శించారు. రామప్ప, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల ఆలయాన్ని ప్రపంచ సుందరీమణులు సందర్శించనున్నారని పురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిఖిల్‌దాస్ పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. దేవాలయం చుట్టూ గార్డెన్, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని, కల్యాణ మండపం పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ, కార్యనిర్వాహణాధికారి అనిల్‌కుమార్ ఉన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

భీమదేవరపల్లి, మే 7 : మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వంగర ప్రభుత్వ వైద్యాధికారిణి రుబీనా తెలిపారు. బుధవారం ముల్కనూరు మహిళా సహకార డెయిరీలో మహిళలకు క్యాన్సర్ వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ప్రత్యేక హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముల్కనూరు మహిళా డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ అహ్మద్, రహమాన్, సూపర్‌వైజర్ వాణి, ఆశ వర్కర్లు శ్యామల, స్వరూప, డెయిరీ జీఎం మారుపాటి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

శాయంపేట, మే 7 : ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య అన్నారు. శాయంపేటలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలను హత్య చేసి మధ్య భారతంలో ఉన్న కోట్లాది రూపాయల ఖనిజ సంపద, సహజ వనరులను దోచుకోవడమే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. కార్పొరేట్లలో మోహరించిన కేంద్ర ప్రభుత్వ బలగాలను వెనక్కి రప్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేశ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు అరికెళ్ల దేవయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకుడు చింతల భాస్కర్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా నాయకుడు మిర్యాల కుమార్, ప్రజాసంఘాల నాయకులు సమ్మయ్య, శ్రీను, నాగేశ్వరరావు, సాంబయ్య పాల్గొన్నారు.

కేయూలో 'క్వాడ్ కామ్' ల్యాబ్ ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, మే 7 : కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన 'క్వాడ్ కామ్' ల్యాబ్‌ను వీసీ ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అత్యాధునిక డిజైన్, ప్లానింగ్ బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు ల్యాబరేటరీ ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ.. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ రెండో విడతల్లో అందించిన కంప్యూటర్లతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ సంస్థ ప్రతినిధులు మనీషా సాహూ, పద్మజా రమణి, వంశీకి కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ.. పూర్వ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ వాకాటి కరుణ, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, ప్రవాస భారతీయుడు పులి రవి సహకారం మరువలేమన్నారు. విశ్వవిద్యాలయం కోరిన 300 కంప్యూటర్లలో డిసెంబర్ నెలలో 60, రెండు రోజుల క్రితం 60 కంప్యూటర్లు అందాయని తెలిపారు, విభాగాధిపతి సీహెచ్ రాధిక, సహాయ రిజిస్ట్రార్ నేతాజీ, లైబ్రరీ అసిస్టెంట్ సుజాత పాల్గొన్నారు.



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

వసతి గృహ సంయుక్త సంచాలకులుగా నాగేశ్వర్‌రావు, కృష్ణ సుమంత్..

కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహ నూతన సంయుక్త సంచాలకులుగా చరిత్ర విభాగ పార్ట్‌టైం లెక్చరర్లు కే నాగేశ్వర్‌రావు, ఎం కృష్ణసుమంత్‌ను నియమిస్తూ వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం ఉత్తర్వులు అందజేశారు. వీరిని వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే ఓంకార్ శత జయంతిని విజయవంతం చేయాలి

శాయంపేట, మే 7 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే ఓంకార్ శత జయంతిని విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో బుధవారం ఓంకార్ శత జయంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా మచ్చాపూర్‌లోని ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారకస్తూపం వద్ద ఈ నెల 12న సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నర్సంపేట నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఓంకార్ ప్రజలకు సేవ చేశారన్నారు. నాయకులు నీల రవీందర్, ఎండీ ఉస్మాన్, పెంట తిరుపతి, కూసం బుచ్చయ్య పాల్గొన్నారు.

జాతీయ మూట్ కోర్ట్ పోటీల్లో ఆదర్శ లా కాలేజీకి ప్రథమ బహుమతి

హనుమకొండ, మే 7 : కరీంనగర్‌లోని జస్టిస్ కుమారయ్య లా కాలేజీలో ఇటీవల నిర్వహించిన జాతీయ మూట్ కోర్ట్ పోటీల్లో హనుమకొండలోని ఆదర్శ లా కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల యాజమాన్యం తెలిపింది. దేశ వ్యాప్తంగా వచ్చిన 18 బృందాలను అధిగమించి విజేతగా నిలిచామన్నారు. కళాశాల విద్యార్థులు సుధీర్ అల్లాడి, సతీష్‌కుమార్, శివ సుంచు, సహాయ బృందం రంజిత్ బొమ్మ, ఏముల రాజేశ్, పర్చ సత్యనారాయణ, మహేశ్వరపు మార్కండేయ, రాఘవరపు రోహన్, ఎన్నం ప్రమెద్‌రెడ్డిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

నగరంలో శాంతి ర్యాలీ

హనుమకొండ, మే 7 : గ్రేటర్ వరంగల్ క్రిష్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పహల్గాం అమరులు, ప్రవీణ్ పగడాల సంస్మరణార్థం బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ విగ్రహం, కాళోజీ జంక్షన్, అమరవీరుల స్తూపం మీదుగా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ఈ ర్యాలిని గ్రేటర్ వరంగల్ క్రిష్టియన్ ఫెలోషిప్ చైర్మన్ బిషప్ కల్యాణపు డానియేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం అమరవీరుల కుటుంబాలకు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దేశంలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ఇటీవల మృతిచెందిన బ్రదర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. క్రైస్తవులు, మందిరాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. అశోక్‌పాల్, జాన్సన్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, పాస్టర్ ఫ్రాంక్లిన్ సుధాకర్ పాల్గొన్నారు.

గాలి వానతో విద్యుత్ శాఖకు రూ. 47.79లక్షల నష్టం

- హనుమకొండ సర్కిల్‌లో రూ. 25లక్షలు
- వరంగల్ సర్కిల్ పరిధిలో రూ. 22.79 లక్షల అంచనా

విరిగిన పోల్‌ను సరి చేయిస్తున్న ఎస్ఈ మధుసూదన్‌రావు

హనుమకొండ, మే 7 : ఈ నెల 5వ తేదీన కురిసిన గాలివాన వల్ల హనుమకొండ, వరంగల్ సర్కిళ్ల పరిధిలో మొత్తం రూ. 47.79లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. స్తంభాలు విరిగి పోవడం, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అన్నారు. హనుమకొండ సర్కిల్‌లో 97 పోల్స్, 3 ట్రాన్స్‌ఫార్మర్లు, వరంగల్ సర్కిల్‌లో 293 పోల్స్, 4.28 కిలోమీటర్ల కండక్టర్, 6 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నట్లు వెల్లడించారు. కాగా, హనుమకొండ సర్కిల్‌లో సుమారు రూ.25లక్షలు, వరంగల్ సర్కిల్‌లో రూ.22.79లక్షల ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేసినట్లు ఆయా సర్కిల్ ఎస్ఈలు మధుసూదన్, గౌతమ్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ సరఫరాపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ క్షేత్రస్థాయిలో సిబ్బంది, అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తున్నామని హనుమకొండ సర్కిల్ ఎస్ఈ మధుసూదన్‌రావు తెలిపారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ విద్యుత్ సరఫరా మానిటర్ చేస్తునట్లు పేర్కొన్నారు. అర్ధరాత్రిని సైతం లెక్కచేయకుండా పని చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన సిబ్బందిని ఆయన అభినందించారు. విద్యుత్ అంతరాయం, ఇతర సమస్యలుంటే వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912, 18004 250028కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఎస్ఈ తెలిపారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ సభా భూముల చదును

సభా ప్రాంగణంలోని చెత్తను శుభ్రం చేస్తున్న కూలీలు

ఎల్కతుర్తి, మే 7 : గత నెల 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా ఇచ్చిన రైతుల భూములను బీఆర్ఎస్ ముమ్మరంగా శుభ్రం చేయిస్తున్నది. మీటింగ్ అనంతరం రైతుల భూములను యథావిధిగా అప్పగిస్తామని రైతులకు హామీ ఇచ్చింది. ఈ మేరకు భూములను వందలాది మంది కూలీలతో శుభ్రం చేయించే పనిలో పార్టీ యంత్రాంగం నిమగ్నమైంది. అంతేకాకుండా తాత్కాలికంగా వేసిన రోడ్లను సైతం తీసేస్తున్నారు. వివిధ రూట్లలో వాహనాల పార్కింగ్ కోసం రైతుల భూముల్లో ఏర్పాటు చేసిన స్థలాలను తొలగించడమే కాకుండా వాహనాల రాకపోకల వల్ల కూడిన కాల్వల్లోని మట్టిని సైతం తొలగిస్తున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. ఎల్కతుర్తి, హసన్‌పర్తి మండలాల అధ్యక్షులు పిట్టల మహేందర్, బండి రజనీకుమార్, ఎన్ఆర్ఐ సెల్ నాయకుడు శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు మునిగడప శేషగిరి, కడారి రాజు, గొల్లె మహేందర్, పాడి మల్లారెడ్డి, మ్యాక భగవాన్‌రెడ్డి, కట్టయ్య, కోరె రాజ్‌కుమార్, రాజేశ్వర్‌రావు, డుకిరె రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన 17మందిపై కేసు

సుబేదారి, మే 7 : సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్డు పెట్రోల్ బంకు ఎదురుగా ఆర్టీసీ అద్దె బస్సుల పార్కింగ్ స్థలంలో పాటు ఇందిరానగర్‌లో మద్యం తాగుతున్న మొత్తం 17మందిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కాజీపేట, మే 7 : పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ ప్రొఫెసర్ కేశవరావు అన్నారు. దర్గా ప్రభుత్వ పాఠశాలలో (2024-25) విద్యా సంవత్సరంలో పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన అవినాశ్, శివాంజలి, చరణ్, సుగాత్రి, సౌమ్యను ప్రధానోపాధ్యాయుడు ఎన్ ఎంఎం స్వామి అధ్యక్షతన సన్మానించి, నగదు బహుమతి అందజేశారు. హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ సంస్థ ముందు ఉంటుందన్నారు. ప్రముఖ కవి, రచయిత రాజ్‌మోహన్, స్టాఫ్ సెక్రటరీ కటుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సతీశ్‌పాల్, రజు, రాంగోపాల్, సొసైటీ సభ్యులు రాధాకృష్ణ, ఆడెపు రాజన్‌బాబు, బోయ చందు, కుమార్ పాల్గొన్నారు.

మహిళా న్యాయమూర్తులకు సన్మానం

వరంగల్ లీగల్, మే 7 : ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ముగ్గురు మహిళా న్యాయవాదులు న్యాయమూర్తులుగా ఎంపికైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. న్యాయమూర్తులుగా ఎంపికైన గంగిశెట్టి ప్రసీద, అంబటి ప్రణయ, ధార సాయి మేఘనను ఘనంగా సన్మానించారు. అత్యంత క్లిష్టమైన న్యాయవాద వృత్తిని ఎన్నుకోవడమే కాకుండా న్యాయమూర్తులుగా ఎంపికై వరంగల్ జిల్లా పేరు నిలిపినందుకు సంతోషంగా ఉందని హనుమకొండ బార్ అధ్యక్షుడు పులి సత్యనారాయణ పేర్కొన్నారు. న్యాయమూర్తులుగా ఎంపికైన ఈ ముగ్గురు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వరంగల్ బార్ అధ్యక్షుడు వలుస సుధీర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శులు కొత్త రవి, రమాకాంత్, మైదం జయపాల్, కోశాధికారి సిరిమల్ల అరుణ, శశిరేఖ పాల్గొన్నారు.

ఎంపికైన మహిళా న్యాయవాదులను సన్మానిస్తున్న న్యాయవాదులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మే 7 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యాదవనగర్, శాయంపేట సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి 10గంటల వరకు కొత్తూర్ రోడ్డు, చర్చి ఏరియా, మార్కెట్ వెనుక వైపు, తోటబడి, తోటబడి వెనుక వైపు, భగత్‌సింగ్ కాలనీ, గోపాల్‌రావు బిల్డింగ్, డబ్బాలు, హనుమాన్‌నగర్, ఏకశిల, యాదవనగర్, లోటస్ కాలనీ, మైత్రీవనం కాలనీ, విల్లాస్, ప్రకాశ్‌రెడ్డిపేట, జూలై వాడ, గణేశ్‌నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్‌లను సత్వరమే జారీ చేయాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మే 7 : ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్‌లను సత్వరమే జారీ చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 3500 దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్‌లను జారీ చేశామని అధికారులు కమిషనర్‌కు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అందజేయాలని ఆదేశించారు. సెల్లార్‌లలో నిర్మాణాలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. ఎలక్ట్రికల్ డివైజ్‌లు తొలగించి మొదటి అంతస్తుల్లో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ బీ పాస్‌లో భవన నిర్మాణాల అనుమతులను నిర్దిష్ట గడువులోగా మంజూరు చేయాలని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జీ సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, రజిత, ఖలీల్ నస్రీన్, టీపీఎస్‌లు రోజారెడ్డి, సుమన, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేయూ కామర్స్ డీన్‌గా రాజేందర్ బాధ్యతలు

హనుమకొండ చౌరస్తా, మే 7 : కాకతీయ విశ్వవిద్యాలయ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ నూతన డీన్‌గా ప్రొఫె